# ANAKAPALLI DISTRICT POLICE



# NEWSPAPER CLIPPINGS DT.09.04.2023

ఈనాడు
epaper.eenadu.net

## జిల్లా ఎస్పీగా మురళీకృష్ణ



అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఎస్పీగా మురళీకృష్ణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఎస్పీ గౌతమి ఏపీఎస్పీ 16 బెటాలియన్‌కు బదిలీ అయ్యారు. అనకాపల్లి నూతన జిల్లాగా ఏర్పడిన సమయంలో ఎస్పీగా గౌతమి గత ఏడాది ఏప్రిల్ 4న బాధ్యతలు చేపట్టారు. ఇంజినీరింగ్ చదివిన ఆమె సాంకేతికతను జోడించి కేసుల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు వాట్సాప్‌లో ఫిర్యాదు చేస్తే, ఐటీ కోర్ సిబ్బందితో విచారణ వేగవంతం చేయించి 250కిపైగా సెల్‌ఫోన్లను అందజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు

## ఏపీఎస్పీ కమాండెంట్‌గా గౌతమి సాలి



విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడలేదు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పోలీస్ వ్యవస్థకు మచ్చతెచ్చేలా వ్యవహరించినా, సేవల్లో నిర్లక్ష్యం చూపిన వారిపై వేటు వేసే వారు. ఉన్నతాధికారి నుంచి దిగువస్థాయి సిబ్బంది పనితీరును పరిశీలిస్తూ, ప్రతిభ చూపే వారిని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టారు. నూతన ఎస్పీగా నియమితులైన కేవీ మురళీకృష్ణ రాజమహేంద్రవరం, నెల్లూరు, తిరుపతిలో డీఎస్పీ, అదనపు ఎస్పీగా పనిచేశారు. విజయవాడలో ఇంటెలిజెన్స్ ఏఎస్పీగానూ విధులు నిర్వహించారు. రెండు రోజుల్లో విధుల్లో చేరనున్నట్లు ఆయన 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

## నగర పోలీసు కమిషనర్‌గా త్రివిక్రమ్ వర్మ



విశాఖపట్నం, న్యూస్‌టుడే : నగర పోలీసు కమిషనర్‌గా డాక్టర్ త్రివిక్రమ్ వర్మ నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా నగర పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సి. హెచ్. శ్రీకాంత్‌ను సి.ఐ.డి. ఐజీగా, శాంతిభద్రతల డీసీపీ-1 సుమిత్ సునీల్ గరుడను ఎస్‌ఐబీ ఎస్పీగా బదిలీ చేశారు. శ్రీకాంత్ స్థానంలో 2005 బ్యాచ్‌కు చెందిన త్రివిక్రమ్ వర్మను నియమించారు. త్రివిక్రమ్ వర్మ ప్రస్తుతం గుంటూరు రేంజ్ ఐజీగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఆయన విధుల్లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

సాక్షి

## కొత్త ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

### ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెంట్‌గా గౌతమి సాలి బదిలీ



మురళీకృష్ణ

సాక్షి, అనకాపల్లి: జిల్లా ఎస్పీగా కె.వి. మురళీకృష్ణ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం ఎస్‌ఐబీలో ఐఎస్ఓ(ఇంటర్‌స్టేట్ ఆపరేషన్స్)గా పనిచేస్తున్నారు. ఇక్కడ ఎస్పీగా పనిచేస్తున్న 2017 ఐపీఎస్ బ్యాచ్‌కి చెందిన గౌతమి సాలిని విశాఖపట్నం ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త ఎస్పీ మురళీకృష్ణ నెల్లూరులో శిక్షణ పొందారు. రాజమండ్రి సీఐడీ డీఎస్పీగా, తిరుపతి డీఎస్పీగా, తిరుమల అడిషనల్ ఎస్పీగా, ఇంటెలిజెన్స్ ఎస్పీగా గతంలో విధులు నిర్వహించారు. మరో రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన స్వగ్రామం పార్వతీపురం.

Date: 09/04/2023, Edition: Anakapalle

ABN ఆంధ్రజ్యోతి

# ఎస్పీ గౌతమి శాలి బదిలీ

**విశాఖపట్నం 16వ బెటాలియన్ కమాండెంట్‌గా నియామకం**

» కొత్త ఎస్పీగా ఏవీ మురళీకృష్ణ

**అనకాపల్లి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి):** అనకాపల్లి పోలీస్ సూపరింటెండెంట్ గౌతమి శాలి బదిలీ అయ్యారు. విశాఖపట్నం 16వ బెటాలియన్ కమాండెంట్‌గా నియమితులయ్యారు. ఆమె స్థానంలో జిల్లా ఎస్పీగా వెయిటింగ్‌లో ఉన్న ఏవీ మురళీకృష్ణను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. అనకాపల్లి జిల్లా ఎస్పీగా నియమితులైన మురళీ కృష్ణ గతంలో రాజమండ్రి, నెల్లూరులలో డీఎస్పీగా, తిరుపతిలో అదనపు ఎస్పీగా పని చేశారు. విజయవాడలో ఇంటెలిజెన్స్ విభాగంలో ఏఎస్పీ హోదాలో పనిచేశారు. ప్రస్తుతం వెయిటింగ్ ఫర్ పోస్టులో ఉండగా అనకాపల్లి జిల్లాకు ఎస్పీగా బదిలీ చేశారు. రెండు, మూడు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లాల పునర్విభజన సందర్భంగా గతేడాది ఏప్రిల్ 4న అనకాపల్లి జిల్లా ఎస్పీగా గౌతమి శాలి బాధ్యతలు చేపట్టారు.



గౌతమి శాలి



ఎ.వి.మురళీకృష్ణ

కొత్త జిల్లాలో ఏడాది కాలంలో ఆమె శాంతి భద్రతల పరిరక్షణలో చురుగ్గా వ్యవహరించారు. ప్రధానంగా జిల్లాలో నాటుసారా విక్రయాలు, గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగించారు. ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో ఎస్పీ హోదాలో ఆమె స్వయంగా పాల్గొని బాధితుల గోడు విని ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

**విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ బదిలీ** -8లో

» కొత్త సీపీగా త్రివిక్రమ వర్మ



త్రివిక్రమ వర్మ

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ బదిలీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి):** విశాఖ పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్‌కు బదిలీ అయింది. ఆయన్ను సీఐడీ విభాగం ఐజీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఉత్తర్వులు జారీచేసింది. కొత్త సీపీగా 2005 బ్యాచ్‌కు చెందిన త్రివిక్రమవర్మను నియమించింది. నగర పోలీస్ కమిషనర్‌గా సీహెచ్ శ్రీకాంత్ గత ఏడాది ఏప్రిల్ మూడున బాధ్యతలు స్వీకరించారు. ఏడాది పూర్తికాగానే రాష్ట్ర ప్రభుత్వం అకస్మాత్తుగా ఆయన్ను బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. కాగా కొత్త సీపీగా నియమితులైన త్రివిక్రమవర్మ గతంలో నగరంలో శాంతిభద్రతల విభాగం డీసీపీగా పనిచేశారు. నగరంపైనా, పోలీస్ కమిషనరేట్‌పైనా ఆయనకు పూర్తి అవగాహన ఉంది. ఇదిలావుండగా డీసీపీ-1 సుమిత్ సునీల్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన్ను ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చింది. ఆయన స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న 2016 బ్యాచ్‌కు చెందిన వాసన్ విద్యాసాగర్‌నాయుడును నియమించింది.

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# ఉమ్మడి జిల్లాలకు కొత్త పోలీసు బాస్‌లు

• విశాఖ పోలీస్ కమిషనర్‌గా త్రివక్రమ్ వర్మ • డీసీపీ-1గా విద్యాసాగర్‌నాయుడు • అనకాపల్లి జిల్లా ఎస్పీగా కేవీ మురళీకృష్ణ • అల్లూరి జిల్లా ఎస్పీగా తూహీన్‌సిన్హా • నిఘా వర్గాల నివేదికలతో పోస్టింగ్‌లు వేసిన రాష్ట్ర ప్రభుత్వం! • నేడో రేపో డీస్పీలు బదిలీలు ప్రక్రియ!



విశాఖ క్రైం : ప్రభ న్యూస్: ఎన్నికలకు ఏడాది వ్యవధి ఉండగా ఏపీ ప్రభుత్వం భారీగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు మార్పుల చేపట్టింది. ఐపీఎస్ విభాగంలో అయితే ఏకంగా 39మందిని బదిలీ చేసింది. ఐఏఎస్ విభాగంలో 8 బదిలీలు జరిగాయి. ఒకేసారి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలుసంచలనంగా మారాయి. పెద్దఎత్తున బదిలీలు చోటుచేసుకోవడంతో ఆసక్తి రేకింది. ఏపీలో రెండ్రోజుల క్రితం జరిగిన బదిలీల్లో ప్రభుత్వం కొన్ని సవరణలు చేసి ఉత్తర్వులు జారీ చేసింది. 8 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసింది. అయితే పోలీసు శాఖలో బదిలీలే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రాష్ట్ర కార్యనిర్వాహక రాజధాని అయిన విశాఖ నగరంలో నగర పోలీస్ కమిషనర్ మార్పు పై కూడా పెద్దగా చర్చ జరుగుతుంది. సిపిజ బదిలీ వేటు తప్పదని ఇదివరకే మీడియాలో కథనాలు వచ్చాయి. ఆ కొద్ది రోజులకే సిపి బదిలీ కావడం విశేషం. అలాగే అనకాపల్లి జిల్లా ఎస్పీ బదిలి వేటు పై కూడా చర్చ జరుగుతుంది. ఇక్కడ పోలీస్ శాఖ పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో, ప్రభుత్వంపై వస్తున్న ఒత్తిడి కారణంగా అనకాపల్లి ఎస్పీ బదిలీ జరిగిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా అల్లూరి జిల్లా ఎస్పీ బదిలీ పై కూడా విమర్శలు వస్తున్నాయి. ఈ మూడు జిల్లాలలో పోలీస్ అధికారులపై అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలోనే తప్పనిసరి పరిస్థితులలో కీలక అధికారుల బదిలీలు జరిగాయనేది తెలుస్తుంది.

**ఐపీఎస్‌లలో భారీగా బదిలీలు..**

ఇక ఐపీఎస్‌లలో భారీగా బదిలీలు చోటుచేసుకున్నాయి. దాదాపు 39 మందిపై బదిలీ వేటు పడింది. విశాఖ సిటీ కమీషనర్‌గా త్రివిక్రమ్ వర్మ, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్, విశాఖ సిటీ లా అండ్ ఆర్డర్ డీసీపీగా విద్యాసాగర్ నాయుడు, అల్లూరి జిల్లా ఎస్పీగా హిన్ సిన్హా, కాకినాడ జిల్లా ఎస్పీగా ఎస్ సతీష్ కుమార్ లు బదిలీ అ- య్యారు. అలాగే అనకాపల్లి ఎస్పీగా కేవీ మురళీ కృష్ణ, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా సీహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి, కోనసీమ జిల్లా ఎస్పీగా పి శ్రీధర్, ఏలూరు జిల్లా ఎస్పీగా డి మేరీ ప్రశాంతి నియమితులయ్యారు.

నెల్లూరు ఎస్పీగా తిరుమలేశ్వర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఆర్ గంగాధర్ రావు, అనంతపురం జిల్లా ఎస్పీగా కే శ్రీనివాసరావు, సీఐడీ డీఎస్పీగా ఫకీరప్ప, సత్యసాయి జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి నియమితులయ్యారు. ఇక కర్నూలు ఎస్పీగా జి కృష్ణకాంత్, విజయవాడ డీడీసీపైగా అజిత వేజెండ్ల నియమితులయ్యారు.

**ఉత్తరాంధ్రలోని పోలీస్ శాఖలో మార్పులు..**

ఐపీఎస్ అధికారుల బదిలీల సందర్భంగా ఉత్తరాంధ్రలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. పలువురు అధికారులకు స్థాన చలనం కలిగింది. విశాఖ నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కు బదిలీ చేస్తూ సీఎం త్రివిక్రమ్ వర్మ కు పోస్టింగ్ ఇచ్చారు. శ్రీకాంత్ కు సిఐడి ఐజి గా బదిలీ అయ్యారు. అలాగే డిసిపి -1 సుమిత్ సునీల్ గరుడ కు స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఎస్పీ గా బదిలీ చేస్తూ ఆ పోస్ట్ లో విద్యాసాగర్ నాయుడు ను నియమించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి బదిలీ చేస్తూ కెవి మురళి కృష్ణ కు పోస్టింగ్ ఇచ్చారు.. ఇక అల్లూరి జిల్లా ఎస్పీ గా పని చేస్తున్న సతీష్ కుమార్ ను కాకినాడ ఎస్పీగా బదిలీ చేశారు. ఆ పోస్టింగ్ లో తూహిన్ సిన్హాను నియమించారు. అలాగే నేడో రెపో డిఎస్పీ లు బదిలీ ప్రక్రియ మొదలైనట్లు తెలుస్తుంది!

Date: 09/04/2023, Edition: Visakhapatnam, Page: 7
Source : https://epaper.prabhanews.com/

సాక్షి

# పైన ఐరన్... కింద గంజాయి..

- సినీ ఫక్కీలో వెంబడించి లారీని పట్టుకున్న ఎన్‌సీబీ అధికారులు
- రూ.40 లక్షల విలువ చేసే 1,325 కేజీల గంజాయి స్వాధీనం
- రేగుపాలెం వద్ద వాహన డ్రైవర్ అరెస్ట్



గంజాయిని తరలిస్తున్న లారీతో నిందితుడు

**యలమంచిలి (అనకాపల్లి జిల్లా):** ఐరన్ లోడుతో వెళ్తున్న లారీలో ఎవరికీ అనుమానం రాకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.40 లక్షల విలువ చేసే 1,325 కేజీల గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అధికారులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం రేగుపాలెం హైవే కూడలి వద్ద లారీని పట్టుకుని డ్రైవర్ రమణను అరెస్టు చేసి మాదకద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్‌డీపీఎస్ యాక్ట్) ప్రకారం కేసు నమోదు చేశారు. ఎన్‌సీబీ అధికారులు గంజాయి తరలిస్తున్న లారీని వెంబడించి పట్టుకోవడం సినిమా సీన్‌ను తలపించింది. వివరాల్లోకి వెళితే.. జంషెడ్‌పూర్ నుంచి ఐరన్ లోడుతో వస్తున్న ఏపీ 16 టీఏ 7886 నంబరు గల లారీలో అనకాపల్లి సమీపంలో గంజాయి ప్యాకెట్లను ఎక్కించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్‌సీబీ డీఎస్పీ సుమిత్ మిశ్రాతో పాటు మరో ఐదుగురు సభ్యుల బృందం గంజాయి లోడుతో వెళుతున్న లారీని సినీఫక్కీలో ఛేజ్ చేస్తుండగా స్పీడు పెంచిన లారీ డ్రైవర్ రేగుపాలెం వద్ద ముందు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టాడు. లారీ ముందు టైర్ పంక్చర్ అయి డివైడర్ పైకి దూసుకెళ్లి ఆగిపోయింది. వెనుకే వెంబడిస్తున్న ఎన్‌సీబీ బృందం సభ్యులు లారీని సోదా చేయగా.. లారీ తొట్టెలో ఐరన్‌లోడు కింద కొన్ని ప్లైవుడ్ షీట్లు ఉంచి వాటి కింద గంజాయి ప్యాకెట్లు అమర్చినట్టు బయటపడింది. వెంటనే సరుకుతో సహా లారీని స్వాధీనం చేసుకుని, స్థానిక సీఐ షేక్ గఫూర్‌కు సమాచారం ఇచ్చారు. నిందితుడు రమణకు గతంలో గంజాయి అక్రమ రవాణా కేసుల్లో పోలీసులకు పట్టుబడిన చరిత్ర ఉంది. ఇతడిది అనకాపల్లి జిల్లా రావికమతం మండలం పిల్లోడిపాలెంగా ఎన్‌సీబీ అధికారులు గుర్తించారు.

Date: 09/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 15
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# 1,100 కేజీల గంజాయి పట్టివేత

## లారీలో తరలిస్తుండగా అనకాపల్లి జిల్లాలో స్వాధీనం

3లో



స్వాధీనం చేసుకున్న గంజాయి. చిత్రంలో లారీ డ్రైవర్

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

**లారీలో తరలిస్తున్న**

# 1,100 కేజీల గంజాయి పట్టివేత

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం రేగుపాలెం చెక్‌పోస్టు వద్ద లారీలో తరలిస్తున్న సుమారు 1,100 కేజీల గంజాయిని హైదరాబాద్ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో సిబ్బంది శనివారం స్వాధీనం చేసుకున్నారు. విశాఖ నుంచి తుని వైపు వస్తున్న ఆ లారీని శుక్రవారం రాత్రి రేగుపాలెం చెక్‌పోస్టు వద్ద ఓ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ట్రాఫిక్‌ను సరిచేసి లారీని రోడ్డు పక్కన నిలిపివేశారు. అప్పటికే పక్కా సమాచారంతో అక్కడికి చేరుకున్న నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో సిబ్బంది లారీని తనిఖీ చేసి సుమారు 1,100 కేజీల గంజాయి ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

Date : 09/04/2023
EditionName : ANDHRA
PRADESH
( VISAKHAPATNAM ) Page

ABN ఆంధ్రజ్యోతి

# ఇనుప కడ్డీల మాటున గంజాయి రవాణా

## వెంబడించిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు

- తప్పించుకునే ప్రయత్నంలో రోడ్డు ప్రమాదం
- లారీని విడిచి పరారైన డ్రైవర్
- 1,160 కిలోల గంజాయి స్వాధీనం
- విలువ రూ.50 లక్షలు

- మెయిన్ 3లో..



రేగుపాలెం జంక్షన్ వద్ద లారీలో పట్టుబడిన గంజాయి ప్యాకెట్లు

Date: 09/04/2023, Edition: ANAKAPALLI (ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN
ఆంధ్రజ్యోతి

# ఇనుప కడ్డీల మాటున గంజాయి రవాణా

- వెంబడించిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు
- తప్పించుకునే ప్రయత్నంలో రోడ్డు ప్రమాదం
- లారీని విడిచి పరారైన డ్రైవర్.. 1,160 కిలోల గంజాయి స్వాధీనం



లారీలో పట్టుబడిన గంజాయి ప్యాకెట్లు

అనకాపల్లి/ ఎలమంచిలి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): లారీలో ఇనుప కడ్డీల మాటున గంజాయి ప్యాకెట్లు ఉంచి రవాణా చేస్తున్న గుట్టును నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు రట్టు చేశారు. జంషెడ్‌పూర్ నుంచి ఇనుప కడ్డీల లోడుతో తమిళనాడు వెళుతున్న లారీని శుక్రవారం రాత్రి పది గంటల సమయంలో జాతీయ రహదారిపై అనకాపల్లి సమీపంలో డ్రైవర్ నిలిపాడు. ముందుగా అందిన సమాచారం ప్రకారం హైదరాబాద్ నుంచి వచ్చిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో నిఘా బృందం ఆ లారీ కదలికలపై అప్పటికే నిఘా పెట్టింది. ఇంతలో ఆటోలో వచ్చిన కొంతమంది గంజాయి ప్యాకెట్లను లారీలో ఐరన్‌లోడ్‌పై ఎక్కించారు. మొత్తం వ్యవహారాన్ని దూరం నుంచి నిఘా బృందం గమనించింది. అనంతరం బయలుదేరిన లారీని అధికారులు అనుసరించారు. తమను ఎవరో వెంబడిస్తున్నారని గమనించిన లారీ డ్రైవర్ వేగం పెంచాడు. ఎలమంచిలి సమీపంలోని రేగుపాలెం వద్దకు చేరుకొనేసరికి ముందు వెళుతున్న మరో వాహనాన్ని తప్పించే క్రమంలో లారీ డ్రైవర్ ఒక్కసారిగా ఎడమ వైపునకు మళ్లించాడు. ఇంతలో వెనుక నుంచి హైదరాబాద్ వెళుతున్న ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆ లారీని ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలు జాతీయ రహదారి పక్కన డివైడర్‌ను ఢీకొని నిలిచిపోయాయి. లారీని వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు. వెంటనే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో బృందం లారీ వద్దకు చేరుకుని అందులో 580 ప్యాకెట్లలో ఉన్న 1,160 కిలోల గంజాయిని, లారీని స్వాధీనం చేసుకుంది. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.50 లక్షలు ఉండవచ్చునని అంచనా.

Date: 09/04/2023, Edition: Visakhapatnam, Page: 3
Source : https://epaper.andhrajyothy.com

వార్త

# భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం

యలమంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి లారీలో భారీ ఎత్తున అక్రమంగా తరలిస్తున్న గంజాయి లారీని నార్కోటెక్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గం జాయి లారీతో పాటు లారీ డ్రైవర్ను అదుపులోకి తీసు కున్నారు. శుక్రవారం రాత్రి యలమంచిలి జాతీయ రహదారి రేగుపాలెం వ్యవసాయ చెక్ పోస్ట్ సమీపంలో అనకాపల్లి నుంచి తునివైపు వెళుతున్న మార్గంలో బస్సును ఢీకొని అనంతరం లారీ టైరు పంచర్ కావడంతో లారీని రోడ్డు పక్కకు నిలుపుదల చేశారు. ఈ లారీని అధికారులు తనిఖీ చేయగా అందులో భారీ మొత్తంలో గంజాయిని కనుగొన్నారు. పట్టుబడిన లారీలో లారీలో సుమారు 580 ప్యాకెట్లు 1000 కేజీలు ఉంటుందని అంచనా. పట్టుబడిన గంజాయి విలువ లక్షల్లో ఉంటుంది. స్థానిక పోలీస్ ఉన్నత అధికారులను సంప్రదించగా అది మా పరిధిలో కాదని నార్కోటిక్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని వారేపూర్తి వివరాలు చెబుతారని అంటున్నారు పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.

Date: 09/04/2023, Edition: Vishakapatnam(Vishakapatnam main), Page: 8
Source : https://epaper.vaartha.com/

# 'Attack' on student by SI takes a political turn in Anakapalli district

**The Hindu Bureau**
ANAKAPALLI

The issue of a Sub-Inspector of Police allegedly manhandling a student in a college campus is taking a political turn in Anakapalli district. Not just the college management, student unions, members of Jana Sena Party (JSP) have started to stage protests demanding suspension of the police officer.

It all started when I.T Minister Gudivada Amarnath had attended 116th birth anniversary celebrations of freedom fighter and former Union Minister Babu Jagjivan Ram near a college at Nehru Chowk area in Anakapalli Town. During the programme, one a student from the college located just beside the junction had allegedly raised slogan 'Jai Jana Sena'. Minutes later, a police officer working with Anakapalli Town limits had entered the college and allegedly manhandled the student and also dragged him after holding him by the collar. Some of the scenes were recorded on CCTV cameras.

Soon after the incident, one of the college management members and YSRCP leader Dadi Ratnakar came to know about it and condemned the incident. Addressing the newsmen on the same day, Mr. Ratnakar said that the SI had entered the college premises without permission either from the principal or the management.

He also objected to his behaviour with the students. Principal and other faculty of the college had gone to Anakapalli Town PS and submitted a representation to DSP of Anakapalli (Town) Malla Mahesh demanding suspension of the SI.

When media enquired about the incident with Mr. Amarnath during a programme, he said that the SI had not manhandled the student, but had just warned and counselled him not to repeat such behaviour. The Minister said that it is indecent behaviour from the students, as at a time when they were paying tributes to a leader, the students had insulted the freedom fighter by raising slogans of some political party.

Meanwhile, members of Jana Sena Party (JSP) staged a protest condemning the incident at Gandhi Statue near the GVMC office. The JSP leaders demanded that police take action against Mr. Amarnath. They alleged that the SI had acted at the behest of the Minister.

Mr. Mahesh said that they are conducting an inquiry into the incident.

ABN ఆంధ్రజ్యోతి

## పది పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ




ఎలమంచిలిలో పది పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి వస్తున్న డీఎస్పీ

**ఎలమంచిలి, ఏప్రిల్ 8:** ఎలమంచిలి సెయింట్ మేరీస్ స్కూలులో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ గఫూర్ శనివారం పరిశీలించారు. అనంతరం పోలీసులకు పలు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ వెంకట్రావు ఉన్నారు.

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI

సాక్షి

## గణపర్తి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డీఎస్పీ

మునగపాక : మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పరవాడ డీఎస్పీ శ్రీనివాసరావు కోరారు. శనివారం ఆయన పదో తరగతి పరీక్ష జరుగుతున్న గణపర్తి హైస్కూల్‌ను సందర్శించారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రానికి సమీపంలోకి ఎవరూ రాకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ మహమ్మద్ ఆలీ ఉన్నారు.

Date: 09/04/2023, Edition: Anakapalle (Payakaraopeta), Page: 11
Source : https://epaper.sakshi.com/

వార్త

## పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పరవాడ డిఎస్పి

యలమంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన పరవాడ డీఎస్పీ శ్రీనివాసరావు యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ యలమంచిలి పట్టణంలో సెంట్ మేరీస్ స్కూల్ కోర్టు పేట, బాలికోన్నత పాఠశాల, చైతన్య పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పరవాడ డిఎస్పి శ్రీనివాసరావు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది బందోబస్తును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ప్రధాన ద్వారం వద్ద, కేంద్రాల వద్ద కఠినంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచన చేశారు. పరవాడ డిఎస్పితో పాటు యలమంచిలి సిఐ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

Date: 09/04/2023, Edition: Vishakapatnam(Vishakapatnam main), Page: 8
Source : https://epaper.vaartha.com/

సాక్షి

## చీడికాడ ఎస్ఐగా రామారావు



ఎస్ఐ రామారావు

**చీడికాడ:** స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పి.రామారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన సుధాకరరావు అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో విశాఖ క్రైం బ్రాంచ్‌లో పనిచేసిన పి.రామారావు ఇక్కడకు వచ్చారు.

Date: 09/04/2023, Edition: Anakapalle (Narsipatnam), Page: 11
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## కృష్ణదేవిపేట ఎస్ఐగా ఉపేంద్ర



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ ఉపేంద్ర

**గొలుగొండ:** కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఉపేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సూర్యనారాయణ చోడవరం బదిలీ అయ్యారు. అచ్యుతాపురంలో పనిచేస్తున్న ఎస్ఐ ఉపేంద్రను ఇక్కడకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ పారదర్శకంగా సేవలందిస్తానని ఎస్ఐ తెలిపారు.

ıkapalle

i.com/

ఆంధ్రజ్యోతి

## కొత్త ఎస్ఐలు బాధ్యతల స్వీకారం



ఎస్ఐ ఉపేంద్ర, కేడీపేట ఎస్ఐ రామారావు, చీడికాడ

**కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 8 :** గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట ఎస్ఐగా డి.ఉపేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి ఎస్‌బీలో ఉన్న ఇతనిని జిల్లా అధికారులు ఇక్కడ నియమించారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న ఎ.సూర్యనారాయణ చోడవరం స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

**చీడికాడ:** చీడికాడ ఎస్ఐగా పి.రామారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈయన అనకాపల్లి దిశ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన సుధాకరరావు అనకాపల్లి ఎస్పీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు.

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9

సాక్షి

# గ్రావెల్ తరలిస్తున్న లారీ స్వాధీనం



**పోలీసులు స్వాధీనం చేసుకున్న గ్రావెల్ లారీ**

మునగపాక : మండలంలోని పాటిపల్లి సమీపంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీని మునగపాక పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అనధికారికంగా గ్రావెల్ తరలిస్తున్నట్టు అందిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహమ్మద్ ఆలీ శనివారం తెల్ల వారు దాడి చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

Date: 09/04/2023, Edition: Anakapalle (Payakaraopeta), Page: 11
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# జగన్.. పాపాల కుప్ప: అనిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అనిత, పల్లా శ్రీనివాసరావు తదితరులు

మహారాణిపేట (విశాఖపట్నం), ఏప్రిల్ 8: వైసీపీ తప్పుడు విధానాలపై బహిరంగ చర్చకు సిద్ధమని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. శనివారం ఆమె నగరంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సంచులేసుకొని తిరిగే భజనబృందం 'మా నమ్మకం నువ్వే జగన్' అనే స్టిక్కర్లు అతికిస్తున్నారన్నారు. 16నెలలు జైలు కూడు తిని, బెయిల్‌పై ఉన్నవ్యక్తి ఏపీ భవిష్యత్తా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం అని స్టిక్కర్ వేసుకోవాలని ఆమె వైసీపీ నాయకులకు సూచించారు. 'జగన్ పాపాల కుప్ప.. ఆయన మాట తప్పడు, మడమ తిప్పడు అన్నవారి నాలుక కోసేయాలి' అని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్ని విన్యాసాలు చేసినా అధికారంలోకి రాకుండా చంద్రబాబును అడ్డుకోలేరని, ఆయనే ఈ రాష్ట్రానికి భవిష్యత్తు అని ప్రజలు భావిస్తున్నారని అనిత వివరించారు.

Date: 09/04/2023, Edition: Visakhapatnam, Page: 12
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# పేట వైసీపీలో ఎవరికి వారే..



ఎమ్మెల్యే, సీనియర్ నాయకుల మధ్య భగ్గుమంటున్న విభేదాలు

- నాలుగు మండలాల్లో ఇదే పరిస్థితి
- అధిష్ఠానం సయోధ్య కుదిర్చినా కొనసాగుతున్న లుకలుకలు

పాయకరావుపేట, ఏప్రిల్ 8 :

'రాజకీయమంటే కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకోవాలి. లోలోపల రగిలిపోతున్నా వ్యతిరేక వర్గం కనిపిస్తే చిరునవ్వు చిందించాలి. ఎన్ని విభేదాలున్నా పైకి మనమంతా ఒక్కటే అని నటించాలి'.. పాత తరం హిట్ సినిమాలోని డైలాగ్‌లు ఇవి. అయితే పాయకరావుపేట వైసీపీలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఎమ్మెల్యేకి, నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని సీనియర్ నాయకులకు మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. అధిష్ఠానం ఆదేశంతో అందరూ ఒక్కటిగానే ఉన్నట్టు పైకి నటిస్తున్నా ఎవరి దారి వారిదే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు.



నక్కపల్లి ఎస్సీ కాలనీలో ఘర్షణ పడుతున్న ఎమ్మెల్యే, వీసం వర్గీయులు, ఎమ్మెల్యే బాబూరావును కిందకు తీసుకువస్తున్న గన్‌మన్, అనుచరులు (ఫైల్ ఫొటో)

పాయకరావుపేట వైసీపీలో గత కొద్ది రోజులుగా వర్గ విభేదాలు బయట పడుతున్నాయి. 2019 ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి పాయకరావుపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన గొల్ల బాబూరావుకి ఏడాది గడిచిన తరువాత నుంచి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పార్టీ సీనియర్ల రూపంలో అసమ్మతి సెగ తగులుతున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత నుంచి గొల్ల బాబూరావు ఇతర పార్టీల నుంచి వచ్చినవారిని అందలం ఎక్కిస్తూ నాలుగు మండలాల్లో తన వర్గాన్ని తయారు చేసుకుంటుండడం పార్టీ సీనియర్ నాయకులకు మింగుడు పడడం లేదు. మొదటి నుంచి వైసీపీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యేగా గొల్ల బాబూరావు గెలుపునకు కృషి చేసినవారిని పట్టించుకోకపోవడంతో పాయకరావుపేటలో పార్టీ సీనియర్ నాయకుడు చిక్కాల రామారావు, నక్కపల్లి మండలంలో వీసం రామకృష్ణ, ఎస్.రాయవరంలో బొలిశెట్టి గోవిందు, కోటవురట్ల మండలంలో డీపీ సూర్యనారాయణ రాజు ఆగ్రహంతో ఉన్నట్టు తెలిసింది. అందుకే ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నట్టు సమాచారం. వీరి అనుచరులు కూడా ఎమ్మెల్యేతో కలిసి పని చేయని పరిస్థితి ఉంది.

## అధిష్ఠానం సయోధ్య కుదిర్చినా..

ఎస్.రాయవరం మండల సీనియర్ నాయకుడు బొలిశెట్టి గోవిందు సతీమణి ఎంపీపీ పదవిపై అనర్హత వేటుపడిన నేపథ్యంలో బొలిశెట్టి గోవిందు.. ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేయడంతోపాటు ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన వైసీపీ అధిష్ఠానం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, నాలుగు మండలాల సీనియర్ నాయకులతో మాట్లాడి వీరి మధ్య సయోధ్య కుదిర్చింది. అప్పటి నుంచి నియోజకవర్గంలో ... మిగతా 8వ పేజీలో

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

# 'పేట' వైసీపీలో ఎవరికి వారే..

... 5వ పేజీ తరువాయి

ఎమ్మెల్యేతో అంతా కలిసి కార్యక్రమాలు చేపడుతున్నట్టు పైకి కనిపిస్తున్నా నాలుగు మండలాల్లో సీనియర్ల వర్గాలు, ఎమ్మెల్యే వర్గాలుగా విడిపోయాయి.

ఎస్.రాయవరం మండలంలో ఎమ్మెల్యే వర్గీయులు సొంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ బొలిశెట్టి గోవిందు వర్గాన్ని విస్మరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బొలిశెట్టి గోవిందు వర్గమైన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నక్కపల్లి మండలంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ వెంటే ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉండగా, అధిష్ఠానం ఆదేశించిన పార్టీ కార్యక్రమాలను వీసం రామకృష్ణ సొంతంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజుల క్రితం నక్కపల్లిలో జరిగిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో 'వీసం', ఎమ్మెల్యే వర్గాల మధ్య ఘర్షణ జరిగి రోడ్డెక్కి ఆందోళనలు చేయడంతో పార్టీలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. పాయకరావుపేట మండలంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు.. ఎమ్మెల్యేతో సఖ్యతగా ఉంటూ ఎమ్మెల్యే కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పటికీ పాయకరావుపేటలో ఎమ్మెల్యే వర్గం, 'చిక్కాల' వర్గంతో విభేదిస్తున్నారు. దీని కారణంగా పాయకరావుపేటలో కొద్ది నెలల క్రితం జరిగిన వైస్ ఎంపీపీ-2 ఎన్నికలో 'చిక్కాల' ఎంపిక చేసిన అభ్యర్థిని ఎమ్మెల్యే వర్గం ఓడించి పంతం నెగ్గించుకోగా, ఇటీవల ఎస్.రాయవరం మండలంలో జరిగిన నియోజకవర్గస్థాయి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ఎదుట పాయకరావుపేట మండలానికి చెందిన ఎమ్మెల్యే, 'చిక్కాల' వర్గానికి చెందిన నాయకులు బాహాబాహీకి దిగడం తెలిసిందే. ఇక కోటవురట్లలో మాజీ ఎమ్మెల్సీ డీవీ.సూర్యనారాయణరాజు, సీతబాబు.. ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో సఖ్యతగా ఉంటున్నా వీరి మనసులు కలిసినట్టుగా లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT),
Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# ప్రభుత్వ జాగాల్లో పాగా

- కొండ పోరంబోకు భూమిని ఆక్రమించి ప్లాట్‌గా విభజన
- లక్షలాది రూపాయలకు దర్జాగా విక్రయం
- కలెక్టరేట్‌కు సమీపంలోనే కొనసాగుతున్న దందా

**అధికార పార్టీ నేతల అండదండలతో చెలరేగిపోతున్న అక్రమార్కులు**

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

**జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. నకిలీ పత్రాలు సృష్టించి కోట్లాది రూపాయల భూములను కొల్లగొడుతున్నారు. వాటిని ప్లాట్లుగా విభజించి దర్జాగా విక్రయించేస్తున్నారు.**



గొలగాం ఎల్లారమ్మ కాలనీకి సమీపంలో ప్రభుత్వ భూమిలో జరుగుతున్న నిర్మాణం

అనకాపల్లి కలెక్టరేట్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న గొలగాం గ్రామ సర్వే నంబర్ 289లో సుమారు 158.38 ఎకరాల కొండ పోరంబోకు భూమి ఉంది. ఇదే సర్వే నంబరులో గ్రామానికి సమీపంలో ఎల్లారమ్మ కాలనీ ప్రధాన రహదారి పక్కన ఖాళీగా ఉన్న సుమారు ఎకరా భూమిపై స్థానిక వైసీపీ చోటా నేత కన్ను పడింది. అంతే అధికారాన్ని అడ్డంపెట్టుకొని నకిలీ పత్రాలను సృష్టించి, గత ఏడాది జూన్ నెలలో ప్రభుత్వ భూమిని తనదిగా చెప్పుకుని సదరు నేత మూడేసి సెంట్లు చొప్పున ప్లాట్లుగా విభజించి విక్రయించేశారు. రెండేళ్ల కిందట గొలగాం పంచాయతీ పరిసరాల్లో సెంటు భూమి రూ.1 లక్ష నుంచి రూ.15 లక్షల మధ్య ధర పలికేది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం గొలగాం గ్రామానికి సమీపంలో రావడంతో ఈ ప్రాంతంలో భూముల ధరలు పెరిగిపోయాయి. ఇదే అదనుగా భావించిన చోటా నేత అప్పట్లో సెంటు రూ.3 లక్షలు రేటు నిర్ణయించి ప్లాట్ రూ.9 లక్షలు వంతున ప్రభుత్వ జాగాను దర్జాగా అమ్ముకున్నారు. కొనుగోలు చేసిన వ్యక్తులు రిజిస్ట్రేషన్ కోసం సదరు నేతను పదేపదే ప్రశ్నిస్తే రేపు, మాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నట్టు సమాచారం. రిజిస్ట్రేషన్‌లతో పనిలేదు, ఇల్లు కట్టుకోండని చోటా నేత ఆదేశించడంతో కొంతమంది కొనుగోలుదారులు అప్పట్లో ఇళ్ల నిర్మాణాల కోసం పునాదులు వేశారు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో అప్పట్లో రెవెన్యూ అధికారులు పనులు నిలిపి వేశారు.



గోపాలపురంలో ప్రభుత్వ నీలగిరి తోట వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

### కొనసాగుతున్న నిర్మాణాలు

ఏడాది కాకుండానే ఆ చోటా నాయకుడు వివాదాస్పద ప్రభుత్వ భూముల్లో తాను ప్లాట్లు విక్రయించిన వారిని రంగంలోకి దింపాడు. గత పది రోజులుగా ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రహదారి పక్కన స్థలం కావడంతో ముందు దుకాణాలు, వెనుక భాగంలో ఇల్లు నిర్మించుకుంటున్నారు. శ్లాబ్ కాకుండా గోడలు నిర్మించి రేకులతో పైకప్పు వేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై స్థానికులు మళ్లీ ఇటీవల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

### గోపాలపురంలో నీలగిరి తోటలపై కన్ను

మండలంలో కలెక్టరేట్‌కు సమీపంలో గోపాలపురంలో సర్వే నంబర్ 107లో 16 ఎకరాల వాగు పోరంబోకు ప్రభుత్వ భూమి ఉంది. ఎన్నో ఏళ్లగా ఈ భూముల్లో నీలగిరి చెట్లు ఏపుగా పెరిగాయి. ఈ నీలగిరి తోటపై స్థానిక నేతలు కన్నేశారు. గ్రామాభివృద్ధి పేరుతో నిధుల సమీకరణ కోసమని ఎటువంటి అనుమతులు లేకుండా వాగు పోరంబోకు ప్రభుత్వ భూముల్లోకి చొరబడి నీలగిరి చెట్లను నరికించేందుకు సిద్ధమయ్యారు. స్థానికులు ఈ విషయాన్ని గుర్తించి గ్రామ సచివాలయ అధికారులకు ఫిర్యాదు చేయడంతో విద్యుత్ స్తంభాల తీగలకు కొమ్మలు తగులుతున్నందున వాటిని ... మిగతా 8వ పేజీలో

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

# ప్రభుత్వ జాగాల్లో పాగా

... 5వ పేజీ తరువాయి

తొలగిస్తున్నామని చెప్పుకొచ్చారు. వాస్తవానికి విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగిలితే ఏపీ ఈపీడీసీఎల్ అధికారుల పర్యవేక్షణలో జంగిల్ క్లియరెన్స్ పేరుతో కొమ్మలు మాత్రమే తొలగించాలి. కానీ సదరు వ్యక్తులు మాత్రం ప్రభుత్వ భూమిలో ఉన్న నీలగిరి చెట్లను తెగనరికేందుకు సిద్ధమయ్యారు. రెవెన్యూ అధికారులు ప్రతి ఐదేళ్లకు ఒకసారి నీలగిరి చెట్ల కటింగ్ కోసం టెండర్ల ప్రాతిపదికన పాట పాడుకున్న వ్యక్తికి అగ్రిమెంట్ ప్రకారం చెట్లు నరికేందుకు (కటింగ్‌కు) అనుమతి ఇస్తుంటారు. టెండరు ద్వారా అనుమతి పొందిన వారు మాత్రమే నీలగిరి చెట్లను నరికించి, విక్రయిస్తుంటాడు. అయితే ఇప్పుడు కొందరు గ్రామ పెద్దలు ఎటువంటి టెండర్లు లేకుండా ప్రైవేటు వ్యక్తుల నుంచి లక్షలాది రూపాయలు తీసుకుని నీలగిరి చెట్ల కటింగ్‌కు లోపాయికారిగా ఒప్పందం కుదుర్చుకున్నట్టు సమాచారం. కొండవాగు భూమిపై ఉన్న నీలగిరి చెట్లు తొలగించిన తరువాత ఆ భూమిలో నెమ్మదిగా పాగా వేసేందుకు నాయకులు ఎత్తులు వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కలెక్టర్‌కు, భూ పరిపాలనాధికారులకు స్థానికులు ఇటీవల ఫిర్యాదు చేయడంతో స్థానిక రెవెన్యూ అధికారులు ప్రస్తుతం నీలగిరి చెట్ల నరికివేత పనులను అడ్డుకున్నారు. నీలగిరి చెట్ల నరికివేతపై గోపాలపురం వీఆర్‌వో వినోద్‌ను వివరణ కోరగా చెట్లు నరికేయడంపై ఫిర్యాదు అందిన వెంటనే అడ్డుకున్నామని తెలిపారు. చెట్లు నరికిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8

Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# సీబీసీఐడీకి మృతి కేసు అప్పగించాలని డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న మృతుడి కుటుంబీకులు, నాయకులు

దేవరాపల్లి: జామి సింహాచలం నాయుడు కేసు విచారణను సీబీసీఐడీకి అప్పగించాలని మృతుడి కుటుంబీకులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక రైవాడ అతిథి గృహం ఆవరణలో శనివారం వారు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న మాట్లాడుతూ ఈ కేసు విచారణలో మొదటి నుంచి పోలీస్‌లు తీరుపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. మృతికి సంబంధించి ఇప్పటికే 25 మంది సాక్షులు స్టేట్‌మెంట్ ఇచ్చినా, ఇంకా సాక్షాలు తీసుకురావాలని పోలీసులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. మృతుడి తల్లి సింహాచలం త్వరలో పోలీస్ స్టేషన్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టనుందని హెచ్చరించారు. గవిరెడ్డి దేముడునాయుడు, బండారు అప్పలనాయుడు, జామి శ్రీను, చొక్కాకుల దేముళ్లు, సిహెచ్. రామునాయుడు, బి.టి. దొర పాల్గొన్నారు.

Date: 09/04/2023, Edition: Anakapalle(Narsipatnam), Page: 11
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net



మాట్లాడుతున్న నాగజగదీశ్వరరావు

## గంగవరం పోర్టును ఎందుకు విక్రయించారు: బుద్ద

అనకాపల్లి, న్యూస్‌టుడే: గంగవరం పోర్టు విలువ రూ.32 వేల కోట్లు అయితే రూ.646 కోట్లకే ఎందుకు విక్రయించారో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు డిమాండు చేశారు. అనకాపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ చేతకానితనం వల్ల పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాలు ముందుకు సాగడం లేదన్నారు. జీ20 సదస్సు పేరుతో జీవీఎంసీ నిధులు రూ.125 కోట్లు ఖర్చు చేశారన్నారు. అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో ఉన్నా.. రక్షిత తాగునీరు సరఫరా చేయలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, సలహాదారులపై ముఖ్యమంత్రి జగన్‌కు నమ్మకంపోవడంతో 'నన్ను నమ్మండి' అంటూ సీఎం బొమ్మలతో గోడలకు స్టిక్కర్లు అంటిస్తున్నారని ఎద్దేవా చేశారు. పరిపాలన రాజధాని పేరు చెప్పి విశాఖలో విలువైన భూములను తాకట్టు పెట్టి రూ.వేల కోట్ల అప్పులు చేశారని బుద్ద మండిపడ్డారు. నడిపల్లి గణేష్, కుప్పిలి జగన్, కోట్ని రామకృష్ణ, వెంకట్రావు పాల్గొన్నారు.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

## రహదారి బాగుచేయమంటే పోలీసులు వచ్చారు..!

### స్పందన ఫిర్యాదుపై అధికారుల తీరు

మునగపాక, న్యూస్‌టుడే: ప్రమాదాలకు నిలయంగా మారిన అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి మరమ్మతులు చేపట్టాలని స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తే పొంతనలేని విధంగా అధికారులు ప్రతిస్పందిస్తున్నారని మునగపాక మండల తెదేపా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. రహదారి నిర్మించాల్సిన ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించాల్సింది పోయి తమకు సంబంధంలేని అచ్యుతాపురం పోలీసులు శనివారం స్పందన ఫిర్యాదుపై తన నుంచి వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. రహదారి నిర్మాణానికి పోలీసులకు సంబంధమేంటని ప్రశ్నించారు. అధ్వానంగా మారిన రహదారి మరమ్మతులు చేపట్టాలని మూడు, నాలుగు పర్యాయాలు అనకాపల్లి జిల్లా కలెక్టరు కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాసరావు చెప్పారు. దీనిపై అచ్యుతాపురం హెడ్‌కానిస్టేబుల్ రామారావు నాగులాపల్లి వచ్చి తన నుంచి వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. పొంతనలేని విధంగా అధికారులు స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టకపోతే ఈ నెల పదిన గంగాదేవిపేట వద్ద మండల తెదేపా ఆధ్వర్యంలో రహదారిని స్తంభింప చేస్తామని శ్రీనివాసరావు హెచ్చరించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు పొలమరశెట్టి నాగు, పెతకంశెట్టి రాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుపై వివరాలు నమోదు చేసుకొంటున్న అచ్యుతాపురం పోలీసులు

: ANDHRA

) :

epaper.eenadu.net

## కార్మికుడి కుటుంబానికి రూ.32.5 లక్షల ఆర్థికసాయం

రాంబిల్లి, న్యూస్‌టుడే: సెజ్‌లోని వసుధ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన తిరుమలరాజు వెంకట సుబ్బరాజు (32) కుటుంబానికి యాజమాన్యం రూ.32.5 లక్షలు ఆర్థిక సాయం అందించేందుకు అంగీకరించిందని సీఐటీయూ నాయకులు తెలిపారు. కాంటాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న వెంకటసుబ్బరాజు శుక్రవారం ప్రమాదానికి గురై మృతి చెందిన సంగతి తెలిసిందే. యాజమాన్యంతో జరిగిన చర్చల్లో మృతుడు కుటుంబానికి ఆర్థికసాయం ఇచ్చేందుకు అంగీకారం కుదిరిందని సీఐటీయూ నాయకులు రాము, కోటేశ్వరరావు చెప్పారు.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# న్యాయం జరిగే వరకు పోరాటం

**దేవరాపల్లి, న్యూస్‌టుడే:** విచారణ పేరుతో ట్రాక్టర్ డ్రైవర్ జామి సింహాచలంనాయుడు మృతి కేసును పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న ఆరోపించారు. రైవాడ అతిథి గృహ ఆవరణలో మృతుడి తల్లి జామి సింహాచలమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చట్టంపై తమకు నమ్మకం ఉందని, కొందరు పోలీసు అధికారుల వ్యవహార శైలి వల్ల ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందన్నారు. ఈ కేసును పోలీసులే స్వచ్ఛందంగా సీబీసీఐడీకి అప్పగించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు. తన కొడుకు అనుమానాస్పద స్థితి మృతికి సంబంధించి సాక్షులను పోలీసుల ముందుకు తీసుకువెళ్లినా ఇంకా ఎవరైనా ఉంటే తీసుకురావాలంటూ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తన కుమారుడు మృతికి కారకులైన వారెవరో తేల్చాలంటూ మృతుడి తల్లి నిరాహార దీక్ష చేపట్టడానికి పోలీసులు అనుమతి ఇచ్చిన వెంటనే ఆమెకు మద్దతుగా దేవరాపల్లి ప్రజలు పాల్గొంటారన్నారు. సమావేశంలో గవిరెడ్డి దేముడునాయుడు, బండారు అప్పలనాయుడు, జామి శ్రీను, చొక్కాకుల దేముళ్లు, సిహెచ్.రామునాయుడు, గొర్లె దేముళ్లు, తవిటన్న దొర, రామకృష్ణ, వెంకటరావు తదితరులున్నారు.



సింహాచలమ్మ తదితరులతో వెంకన్న

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# సంక్షేమంలో చెరగని ముద్ర: ఎమ్మెల్యే

**అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే:** నాలుగేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వం సంక్షేమంతో చెరగని ముద్ర వేసిందని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం అరకులోయలో శనివారం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ప్రారంభించారు. టౌన్‌షిప్ పరిధిలోని సీకాలనీ, బి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి అభిప్రాయాలను సేకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పెదలబుడు మాజీ సర్పంచులు రఘునాథ్, గులాబీ, వైకాపా నాయకులు నరిసింగరావు, బాలాజీ, తిరపతి, సంపత్, వార్డు సభ్యులు శివ పాల్గొన్నారు.

***జి.మాడుగుల, న్యూస్‌టుడే:*** బూసిపల్లిలో జడ్పీటీసీ సభ్యురాలు ఎం.వెంకటలక్ష్మి గడప గడపకు వెళ్లి స్టిక్కర్లను అతికించారు. మాజీ ఎంపీపీ వెంకట గంగరాజు, మండలాధ్యక్షుడు మత్స్యకొండబాబు, ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి, గృహసారథులు, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

***అనంతగిరి:*** మండలంలోని కొండిబ, మువ్వంవలస, లింబగుడ గ్రామాల్లో ఎంపీపీ శెట్టి నీలవేణి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అతికించారు. వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్‌స్వామి పాల్గొన్నారు.

***డుంబ్రిగుడ:*** కితలంగి పంచాయతీ ఐసుకలు, కొంతుగుడ గ్రామాల్లో ఎంపీటీసీ సభ్యురాలు దేవి ఆధ్వర్యాన ఎంపీపీ ఈశ్వరి జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. వైకాపా మండలాధ్యక్షుడు గోపాల్, మండల సచివాలయ కన్వీనర్ గణపతి, సర్పంచి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

***చింతపల్లి గ్రామీణం:*** గొంగిపాలకు పంచాయతీలోని పలు గ్రామాల్లో ఎంపీటీసీ సభ్యుడు మోహనరావు పర్యటించి ఇంటింటికీ స్టిక్కర్లు అతికించారు. వైకాపా నాయకులు జెన్నాస్వామి, రాజు, లక్ష్మి పాల్గొన్నారు.



అరకులోయ టౌన్‌షిప్‌లో ఓ ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే ఫాల్గుణ, వైకాపా నాయకులు

**దేవీపట్నం, న్యూస్‌టుడే:** ఎం.రావిలంకలో ఎంపీపీ కుంజం మురళీ పార్టీ శ్రేణులు పర్యటించాయి. సర్పంచి కోసు లక్ష్మణదొర, వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, కందుల బాబ్జీ, కట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

**ఎటపాక:** చోడవరం పురుషోత్తపట్నం, కొల్లుగూడెంలో గుండాల గ్రామ సచివాలయం కన్వీనర్ జయచంద్రారెడ్డి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

**రాజవొమ్మంగి, న్యూస్‌టుడే:** కిర్రాబు పంచాయతీ బొడ్డగొందిలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ALLURI SEETARAMARAJU ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# ఇలా ఉంటే వెళ్లేదెలా?

- గోతులమయంగా అచ్యుతాపురం జంక్షన్
- రాకపోకలకు తప్పని ఇబ్బందులు



అచ్యుతాపురం జంక్షన్- అనకాపల్లి రోడ్డు దుస్థితి

**అచ్యుతాపురం, ఏప్రిల్ 8:** రోడ్డంతా గోతులు.. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. పాదచారులు సైతం అటుగా వెళ్లలేని దుస్థితి. ప్రజాప్రతినిధులు పట్టించుకోరు.. అధికారులు కన్నెత్తి చూడరు.. ఇదీ అచ్యుతాపురం జంక్షన్ వద్ద పరిస్థితి.



అచ్యుతాపురం జంక్షన్- పూడిమడక రోడ్డులో గోతులు

పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురం జంక్షన్ గోతులమయంగా ఉంది. ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్ )లోని సుమారు 400లకు పైగా కర్మాగారాల కార్మికులు ఈ మార్గం గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. కర్మాగారాలకు భారీ యంత్ర సామగ్రి కూడా ఇటుగానే వెళుతుంటుంది. ఈ గోతుల మార్గంలో అతి కష్టం మీద రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. అలాగే అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డులో డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరంతా రోడ్డుపై ప్రవహిస్తుంది. దీని వల్ల పాదచారులు సైతం వెళ్లలేని పరిస్థితి ఉంది. పూడిమడక రోడు కూడా అధ్వానంగా ఉండడంతో కష్టాలు తప్పడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రహదారు లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN
ఆంధ్రజ్యోతి

# వైసీపీ, బీజేపీలను ఓడించడానికి చర్యలు

**» సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి**

**పాయకరావుపేట, ఏప్రిల్ 8:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీలను ఓడించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి ప్రకటించారు. శనివారం స్థానిక పాండురంగస్వామి కల్యాణ మండపంలో జరిగిన సీపీఐ కార్యవర్గ సమావేశం అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసగా ఈనెల 14వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు 'నరేంద్ర మోదీ హఠావో దేశ్ బచావో' నినాదంతో పాదయాత్ర ద్వారా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో వామపక్షాలు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ నాయకులను పిలిచి బహిరంగ సభలు ఏర్పాటుచేసి, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తా మన్నారు. వాకపల్లి గిరిజన మహిళల అత్యా చార ఘటనపై 17 సంవత్సరాల తరువాత కోర్టు ఇచ్చిన తీర్పు గిరిజనులకు ఆశనిపాతంలా ఉందన్నారు. దళిత, గిరిజనుల కోసం పనిచేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే కోర్టు చెప్పిన శివానందరెడ్డిపై చర్యలు తీసుకుని, బహిరంగపర్చాలన్నారు. ఈ ఘటనలో గిరిజనులకు పాక్షిక న్యాయమే జరిగిందని, న్యాయం జరిగే వరకు పై కోర్టులకు అప్పీలు చేయాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించినటువంటి పరిస్థితి వస్తే వారిపై విచారణ చేయడానికి సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజనులపై అత్యాచారాలు, దౌర్జన్యాలు, హత్యలపై జగన్మోహన్‌రెడ్డి ప్రభు త్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శులు ఎం. రామునాయుడు, రాజాన దొరబాబు, కార్యదర్శివర్గ సభ్యులు రావు జగ్గారావు, డీసీహెచ్ క్రాంతి, గురుబాబు, అప్పలరాజు, సుబ్బలక్ష్మి, వెలుగుల అర్జున్, బీడివల్లి అజయ్‌పార్థ, ఫణి, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న సత్యనారాయణమూర్తి

Date: 09/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# కొండుపాలెంలో రూ.1.50 లక్షల చోరీ



బాధితుడు అప్పలరాజును విచారిస్తున్న ఎస్ఐ నరసింగరావు

**అనకాపల్లి టౌన్:** మండలంలోని కొండుపాలెంలో గొల్లవిల్లి అప్పలరాజు ఇంట్లో శనివారం గుర్తుతెలియని వ్యక్తులు రూ.1.50 లక్షలు చోరీ చేశారు. గ్రామీణ ఎస్ఐ సీహెచ్.నరసింగరావు వివరాల ప్రకారం.. అప్పలరాజు రోజు మాదిరిగానే పొలం పనులు పూర్తి చేసుకుని ఇంటికి వచ్చి చూడగా బీరువా తెరచి ఉంది. ఇటీవల సరుగుడు తోట అమ్మిన సొమ్ము అందు లో లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించాడు. ఎస్ఐ ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. బాధితుడు కుమారుడు శివశంకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

Date: 09/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 10

సాక్షి

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



శివాజీ కాళ్లకు కట్లు కడుతున్న ఏరియా ఆస్పత్రి సిబ్బంది

**నర్సీపట్నం:** మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి వద్ద శనివారం రాత్రి లారీ, బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు గాయపడ్డారు. టౌన్ సీఐ గణేష్ వివరాల ప్రకారం.. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన జి.సత్తిబాబు, జి.శివాజీ తమ ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం నుంచి మాకవరపాలెం వెళ్తుండగా ఈ ప్రమాదానికి గురయ్యారు. శివాజీకి రెండు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. వీరిని 108 వాహనంలో ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి

# ఆటోను ఢీకొన్న లారీ..ఇద్దరికి గాయాలు

**కశింకోట :** మండలంలోని బయ్యవరం వద్ద ఆటో ప్రమాదానికి సంబధించి కేసు శనివారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎ. ఆదినారాయణరెడ్డి తెలిపారు. విశాఖపట్నంలోని అల్లిపురానికి చెందిన షేక్ మౌలావల్లి, కుమార్తె బషీర్ ఉన్నిసా యలమంచిలి మండలం రేగుపాలెం వద్ద బంధువుల ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి ఈ నెల 6న ఆటోలో ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో బయ్యవరం వద్ద వెనుక నుంచి గుర్తు తెలియని లారీ ఢీకొని వెళ్లిపోయింది. దీంతో ఆటో బోల్తా పడడంతో వారిద్దరు గాయపడ్డారు. వారిని ఆస్పత్రిలో చేర్చారు. ఈమేరకు కుమారుడు షేక్ గౌస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

Date: 09/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 11
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# గాయాలతోనే పరీక్ష రాసిన విద్యార్థులు

మాకవరపాలెం: గాయాలతోనే ఇద్దరు విద్యార్థులు పది పరీక్షలు రాశారు. మండలంలోని జి.కోడూరుకు చెందిన బొడ్డేటి అయ్యప్ప, మళ్ల గణేష్ శనివారం మండల కేంద్రంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలు రాసేందుకు బైక్‌పై బయలుదేరారు.



తీవ్రంగా గాయపడిన అయ్యప్ప

మార్గంమధ్యలో జరిగిన ప్రమాదంలో అయ్యప్పకు తీవ్రగాయాలు కాగా, గణేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వీరిద్దరూ ప్రథమ చికిత్స చేయించుకుని పరీక్షలు రాశారు. పరీక్ష పూర్తయిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి వెళ్లారు.

Date: 09/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఎ. కొత్తపల్లిలో కోళ్ల ఫారం దగ్ధం



కోళ్ల ఫారం షెడ్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

## రూ. 10 లక్షల మేర ఆస్తి నష్టం

**దేవరాపల్లి:** మండలంలోని ఎ. కొత్తపల్లిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో కోళ్ల ఫారం దగ్ధమైంది. గ్రామానికి చెందిన గోకాడ ప్రసాద్ తాటాకుల షెడ్‌లో శుక్రవారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో కోళ్ల ఫారం షెడ్ పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక దళం చేరుకున్నప్పటికి అప్పటికే షెడ్ పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ఘటనతో రూ. 10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబ సభ్యులు లబోదిబోమన్నారు. షెడ్‌తోపాటు కోళ్ల మేత కోసం బకెట్లు, ఇతరత్రా సామగ్రి కాలి బూడిదయ్యాయని వాపోయారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరావడం లేదు.

**డిప్యూటీ సీఎం బూడి పరామర్శ...**

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన కోళ్ల ఫారాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు శనివారం పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈయన వెంట సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, కె.ఎం. పాలెం సర్పంచ్ గంధం రామకృష్ణ ఉన్నారు.

Date: 09/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## 'సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం'

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని అమరావతి జేఏసీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు సింగంపల్లి వాసు పేర్కొన్నారు. ఆర్డీఓ కార్యాలయం, నెహ్రూచౌక్ కూడలిలో నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన చేపట్టారు. ఈ నెల 29 వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈలోగా పరిష్కరించకుంటే ఉద్యమిస్తామన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి లోవరాజు, శ్రీరామ్మూర్తి, దేముడు, వైకుంఠరావు, వెంకటరమణ పాల్గొన్నారు.




ఆర్డీఓ కార్యాలయం వద్ద జేఏసీ సభ్యుల నిరసన

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## దాడుల నియంత్రణలో విఫలం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలపై దాడులను నియంత్రించడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి విమర్శించారు. పాండురంగస్వామి కల్యాణ మండపంలో సీపీఐ జిల్లా సమితి సమావేశం శనివారం జరిగింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో వాకపల్లి ఘటన తర్వాత అనేక ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. గడిచిన రెండేళ్లలో పాయకరావుపేట నియోజకవర్గంలో పి.ఎల్.పురం, ఉద్దండపురంలో రెండు ఘటనలు జరిగాయని గుర్తుచేశారు. 'మోదీ హఠావో, దేశ్ బచావో' పేరుతో ఈ నెల 14 నుంచి మే 15 వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లా కార్యదర్శి వెంకటరమణ, సహాయ కార్యదర్శులు రామునాయుడు, దొరబాబు, జగ్గారావు, కాంత్రి, గురుబాబు, అప్పలరాజు, సుబ్బలక్ష్మి, అర్జునరావు, అజయ్‌పార్థ, ఫణి పాల్గొన్నారు.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# టీడీపీ నుంచి 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

**చోడవరం:** మండలంలోని అడ్డూరుకు చెందిన 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో శనివారం చేరాయి. మాజీ ఉప సర్పంచ్ బోయిన చిన్నంనాయుడు, చుక్క శ్రీణు, మామిడి లోవ, ఎస్.దేముడు బాబు, ఎలమంచిలి సోమేష్, చుక్కా బాబూజీ, చుక్కా వెంకట్రావు ఆధ్వర్యంలో అడ్డూరులో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి పార్టీ కండువాలు వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో పనిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మండలి చైర్మన్ నాగిరెడ్డి నారాయణ మూర్తి, వైఎస్సార్ సీపీ మండల ప్రతినిధి శరగడం చిమ్మినాయుడు, మాజీ ఉప సర్పంచ్ బూరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Date: 09/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# జనసేనలో పలువురి చేరిక



జెండావిష్కరణ చేస్తున్న పరుచూరి భాస్కరరావు, జనసైనికులు

**కశింకోట, న్యూస్‌టుడే:** జనసేన అధికారంలోకి వస్తే అవినీతిరహిత పాలన అందిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు పేర్కొన్నారు. పేరంటాలపాలెంలో శనివారం రాత్రి జనసేన జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికార వైకాపా చేస్తున్న మోసాలు, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు జనసేనలో చేరారు. నాయకులు కామరాజు, శ్రీనివాసరావు, ఈశ్వరరావు, తలుపులనాయుడు, రమణ పాల్గొన్నారు.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

# సింగవరంలో గ్రావెల్ దందా

కశింకోట, న్యూస్‌టుడే: జి.భీమవరం శివారు సింగవరం రెవెన్యూ సర్వే నం.11లో గ్రావెల్ దందా జోరుగా సాగుతోంది. గ్రావెల్ తవ్వి లారీల్లో తరలిస్తున్నా.. రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ నేతల అండదండలతో అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దారు సురేష్‌నాయుడును సంప్రదించగా.. తవ్వకాలకు సంబంధించి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

మునగపాక: పాటిపల్లి రెవెన్యూ పరిధి కొండప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలిస్తున్న లారీని శనివారం స్వాధీనం చేసుకొన్నామని ఎస్సై మహ్మద్ అలీ తెలిపారు. రెవెన్యూ కార్యాలయానికి తరలించి సిబ్బందికి అప్పగించామన్నారు.

నక్కపల్లి: అనుమతి లేకుండా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై శిరీష శనివారం చెప్పారు. అమలాపురం సమీపం నుంచి వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా అనుమతులు లేవన్నారు. తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ కార్యాలయంలో అప్పగించామన్నారు.



లారీలో గ్రావెల్ లోడు చేస్తున్న పొక్లెయిన్

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

# ఆలయ భూముల అక్రమ లీజును రద్దు చేయాలి

**జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు డిమాండ్**

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం సమీపంలోని లంకెలపాలెం గ్రామ దేవత పరదేశిమాంబ ఆలయానికి చెందిన భూములను వైకాపా నాయకుల బారి నుంచి పరిరక్షించాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు డిమాండ్ చేశారు. ఆలయానికి చెందిన 10.13 ఎకరాల భూమిని శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం తాతారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రితో సహా వైకాపా నాయకులంతా ప్రజా సమస్యలను గాలికొదిలేసి ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం, వాటిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఒత్తిడితో దేవాదాయశాఖ అధికారులు ఎటువంటి బహిరంగ వేలం, టెండర్ నిర్వహించకుండా ఆలయానికి చెందిన ఎకరం భూమిని వైకాపా నేతకు ఐస్‌క్రీమ్ తయారీ యూనిట్ నిర్వహించుకోవడానికి గాను నెలకు రూ.20 వేలుకు లీజుకు ఇచ్చేలా ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఆ వ్యక్తి ఆ భూమిని నెలకు రూ.2.32 లక్షలకు విశాఖ డెయిరీకి సబ్‌లీజుకు ఇచ్చి దేవాదాయ శాఖకు రావాల్సిన సొమ్మును దోచుకుంటున్నారన్నారు. ఈ మొత్తంలో మంత్రికి, ఎమ్మెల్యేకు వాటాలు ఉన్నాయని ఆరోపించారు. లీజు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో వారం రోజుల్లో అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామన్నారు. పరదేశిమాంబ ఆలయానికి రూ.100 కోట్లు విలువ చేసే భూములు ఉన్నా ఆలయంలో దీపం పెట్టేవారే కరవయ్యారన్నారు. గుడికి ఇప్పటివరకు విద్యుత్తు సౌకర్యం లేకపోవడం దారుణమన్నారు. జనసేన నాయకులు సర్వసిద్ధి సన్యాసిరాజు, గొన్నా రమాదేవి, గవర సోమశేఖర్, మోటూరు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు, చిత్రంలో పార్టీ నాయకులు

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

# Vij cops book 218 ganja peddlers in 3 months

## Spike In Ganja Cases Post Special Drive

Srikanth.Aluri
@timesgroup.com

### WEEDING OUT THE GRASS

| Year | No. of cases | No. of accused | No. of persons arrested | Ganja seized (in kg) |
|---|---|---|---|---|
| 2021 | 133 | 302 | 279 | 2,546 |
| 2022 | 89 | 213 | 189 | 615 |
| 2023 | 71 | 218 | 167 | 194 |

- PD Act proceedings initiated against 12 ganja peddlers in NTR commissionerate limits
- In just three months, police booked more number of ganja peddlers than the number of persons booked in entire year of 2022
- Proceedings initiated against 20 peddlers to extern them from Vijayawada
- Peddlers from city procuring ganja in small quantities from Paderu, Chintapalli and other agency areas

**Vijayawada:** The multi-pronged approach by Vijayawada city police in curbing ganja menace resulted in sudden spike in cases. As many as 218 ganja peddlers have been booked by the city police in just three months which is more than the number of people booked in entire year of 2022.

The data from police presented an interesting picture, indicating that consumption has gone up locally. Despite the number of people booked went up, the quantity of ganja seized was only 30 per cent of what was seized in 2023 which indicates that these peddlers are all dependent on local consumers. This is not only the case of Vijayawada but also the other urban centres like Visakhapatnam and Tirupati.

AP police launched a special enforcement drive to curb ganja and drugs menace in most affected districts. In almost all the cases, police seized small quantities of ganja that is mostly being used for local consumption. The recent cases of MDMA seizure in Vijayawada threw up fresh challenges to the police as the addiction appears to be going from conventional ganja to synthetic drugs.

In Krishna district, police recently arrested 22 ganja peddlers in five police station limits. They seized 40 kg ganja and 3 gm of MDMA. All the accused are below 30 years of age and most of them are in their early 20s. Of the 22 people arrested, six are B.Tech graduates, two degree students and four completed ITI. The rest of them were either engineering dropouts or those who did not go for higher studies after school.

Earlier, the focus of police was on transportation of contraband and cases detected were also mainly those involving interstate transportation. But the cases that were detected in recent times after the launch of special enforcement drive point to rise in local consumption.

Speaking to **TOI**, the NTR district police commissioner Kanthi Rana Tata said they have launched enforcement drive with multipronged approach. "We have identified most vulnerable places for consumption of ganja in every police station limits. We have been catching the consumers from these places. We are collecting the information of peddlers from these consumers and finally the suppliers without leaving anyone in the network" he said.

Rana added they have launched awareness drives at colleges to educate students on the ill effects of ganja consumption. The consumers are mostly vagabonds and small-time workers and those from poor background with disturbed families. "Though the percentage of students among consumers is very low, we are taking extra care to keep college campuses drugs free," said Rana.

epaper.eenadu.net

# 19న శ్రీకాకుళం జిల్లాకు ముఖ్యమంత్రి

## భావనపాడు పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19న శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నట్లు మంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం జడ్పీ సమావేశం అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు దోహదపడే భావనపాడు పోర్టు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి రానున్నట్లు చెప్పారు. ఆ సందర్భంగా బహిరంగ సభలోనూ ప్రసంగిస్తారన్నారు. 'పోర్టు కోసం భూములిచ్చిన నిర్వాసితులకు మంచి ప్యాకేజీ ఇచ్చాం. నిర్వాసిత కాలనీలకు భూ సేకరణ చేస్తున్నాం. పోర్టుకు అనుసంధానంగా జాతీయ రహదారి వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే, ప్రత్యేక రైల్వే లైను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంలోని ఆయా శాఖలు అనుమతులు మంజూరు చేశాయి. అలాగే నేరడి బ్యారేజ్ లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో నాగావళి నదిపై బలసలరేవు వంతెన, బుడగట్లపాలెం హార్బర్ పనులకు శంకుస్థాపన చేస్తారు' అని వివరించారు. అవకాశముంటే భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను సైతం ప్రారంభిస్తారని చెప్పారు.

Date : 09/04/2023
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo :

epaper.eenadu.net

# దేశంలో తొలి డిజిటల్ కోర్టు ప్రారంభం

- నవీ ముంబయిలోని వాశీలో ఏర్పాటు

వాశీ: దేశంలో మొట్టమొదటి సారి కాగితపు రహిత డిజిటల్ న్యాయస్థానం మహారాష్ట్రలో అందుబాటులోకి వచ్చింది. నవీ ముంబయిలోని వాశీ కోర్టు ఈ విశిష్టతను సొంతం చేసుకుంది. ఇక్కడ ఏర్పాటైన జిల్లా, అడిషనల్ సెషన్స్ కోర్టును శనివారం బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌతమ్ పటేల్ ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. కాగితం వినియోగించాల్సిన అవసరంలేని, పూర్తిస్థాయి డిజిటల్ కోర్టు ఏర్పాటులో స్థానిక న్యాయవాదులు అందించిన సహకారం అమోఘమని ప్రశంసించారు. ఈ-ఫైలింగ్, డిజిటల్ కోర్టుల ఏర్పాటుకు సాధారణంగా అభ్యంతరాలు వస్తుంటాయని తెలిపారు. అయితే, వాశీ కోర్టు న్యాయవాదులు ఈ ప్రాజెక్టుకు సంపూర్ణ మద్దతునిచ్చి కార్యరూపం దాల్చేలా చేశారని తెలిపారు. వారి సహకారం వల్లే దేశంలో తొలి డిజిటల్ కోర్టు ఇక్కడ కార్యరూపం దాల్చిందని వివరించారు.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# సీఐ పోస్టింగ్‌పై రాజకీయ రగడ

## తాను సిఫారసు చేసిన వారిని నియమించాలని కోరుతున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధి

- పైనుంచి నగర అధికారులకు మరొకరి పేరు సూచన
- ఆరు నెలల క్రితం తాత్కాలిక ప్రాతిపదికన పోస్టింగ్
- ఆయన్ను మార్చాలంటున్న ప్రజా ప్రతినిధి వర్గం
- అధికారులకు తలనొప్పిగా మారిన 'పెందుర్తి స్టేషన్'




(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

**పెందుర్తి సీఐ పోస్టింగ్ అంశం రోజురోజుకీ వివాదాస్పదమవుతోంది. తనకు అనుకూలమైన అధికారిని నియమించుకునేందుకు అధికార పార్టీకి చెందిన ఒక ప్రజా ప్రతినిధి యత్నిస్తుండగా, అధికార పార్టీలో కీలకమైన నేతల ఆశీస్సులు వున్న మరొక అధికారి ఆ పోస్టింగ్ కోసం పట్టుబడుతున్నారు. దీంతో ఎవరికి పోస్టింగ్ ఇవ్వాలో తెలియక ఉన్నతాధికారులు ఆరు నెలల కిందట అటాచ్‌మెంట్ ఉత్తర్వులతో నియమించిన సీఐనే కొనసాగిస్తున్నారు.**

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో అత్యంత కీలకమైన పోలీస్ స్టేషన్లలో పెందుర్తి ఒకటి. అక్కడ సివిల్ వివాదాలు, గంజాయి, గుట్కా రవాణాకు సంబంధించి కేసులు ఎక్కువగా వస్తుండడం వల్ల పోస్టింగ్‌కు డిమాండ్ పెరిగింది. సాధారణంగా అక్కడ ఎమ్మెల్యేగా ఎవరుంటే వారికి అనుకూలంగా వుండే అధికారిని లేదంటే తమ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని సిఫారసు చేస్తూ ఉంటారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి వద్ద పలుకుబడి వున్న మరికొందరు తమకు అనుకూలమైన అధికారిని నియమించుకుంటున్నారు. అయితే 2024 ఎన్నికలు సమీపిస్తుండడంతో తనకు అనుకూలమైన అధికారిని నియమించుకోవాలని స్థానికంగా వుండే ప్రజా ప్రతినిధి ఒకరు గత కొన్నాళ్లుగా యత్నిస్తున్నారు. అందుకోసం ఏడాది కిందట ఒక అధికారి పేరును సిఫారసు చేయగా, ప్రభుత్వంలో పలుకుబడి కలిగిన ఆదే సామాజికవర్గానికి చెందిన మరొకరు..వేరొక అధికారిని నియమించాలంటూ ఉన్నత స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో పలుకుబడి కలిగిన నేత సూచించిన వ్యక్తికే పోలీస్ అధికారులు పోస్టింగ్ ఇచ్చారు. దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధి నగర పోలీస్ ఉన్నతాధికారికి ఫోన్ చేసి తన అసహనాన్ని, ఆక్రోశాన్ని వ్యక్తంచేశారు. దీంతో కొద్దిరోజులకు సదరు ప్రజా ప్రతినిధి సూచించిన అధికారిని పెందుర్తి సీఐగా నియమించారు. ఆరు నెలల కిందట సదరు సీఐ తన ఆరోగ్యం సహకరించడం లేదు కాబట్టి, తనను మార్చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధి అంగీకారంతో పోలీస్ అధికారులను కోరారు. ఆయన స్థానంలో తిరిగి స్థానిక ప్రజా ప్రతినిధి సూచించిన అధికారిని నియమించాలని భావించిన పోలీస్ అధికారులపై అధికార పార్టీలో చక్రం తిప్పుతున్న నేతలు తమకు విధేయుడైన సీఐ ఒకరికి అక్కడ పోస్టింగ్ ఇచ్చేలా ప్రభుత్వ స్థాయిలో ఒత్తిడి తెచ్చారు. దీనికి స్థానిక ప్రజా ప్రతినిధి అంగీకరించకపోవడంతో ఉన్నత స్థాయి నేతలు సూచించిన సీఐకు ఆరు నెలల కిందట తాత్కాలిక

... మిగతా 6వ పేజీలో

Date: 09/04/2023, Edition: Visakhapatnam District, Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

## సీఐ పోస్టింగ్‌పై రాజకీయ రగడ

... 5వ పేజీ తరువాయి

ప్రాతిపదికన (అటాచ్‌మెంట్) పోస్టింగ్ ఇచ్చారు. తర్వాత పూర్తిస్థాయి పోస్టింగ్ కోసం సదరు సీఐ తనకు సన్నిహితంగా ఉండే నగరంలోని కీలక నేతల ద్వారా ప్రభుత్వంలో లాబీయింగ్ చేస్తుండగా, స్థానికంగా ఉంటున్న ప్రజా ప్రతినిధి మాత్రం ఎన్నికల వేళ తనకు అనుకూలుడైన వ్యక్తికి పోస్టింగ్ ఇవ్వాలంటూ పట్టుబడుతున్నారు. ఇప్పుడే తమపై లేనిపోని ఆరోపణలు వాప్తి చేస్తున్న వ్యక్తి ఎన్నికల సమయంలో తమను ఇబ్బంది పెట్టరన్న గ్యారంటీ ఏమిటని పార్టీ పెద్దలను కలిసి ప్రజా ప్రతినిధితోపాటు ఆయన అనుచరులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో గత ఆరు నెలలుగా అటాచ్‌మెంట్‌పైనే సీఐను కొనసాగిస్తున్న పోలీస్ అధికారులు పూర్తిస్థాయి అధికారిగా నియమించేందుకు సాహసించలేకపోతున్నారు. ఆ విషయంలో అతిగా వ్యవహరించి లేని తలనొప్పిని ఎందుకు తెచ్చిపెట్టుకోవాలంటూ పోలీస్ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారంటే పెందుర్తి సీఐ పోస్టింగ్‌పై రాజకీయ రగడ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

Date: 09/04/2023, Edition: Visakhapatnam District, Page: 6
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# 'ఉద్యోగులపై నిర్లక్ష్య ధోరణి సరికాదు'

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని ఏపీజేఏసీ అమరావతి ఛైర్మన్ సత్తి నాగేశ్వరరెడ్డి అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శనివారం ఉద్యోగులు నల్లకండువాలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరికాదని, గతంలో జీతం పెరిగితే సంతోషపడేవాళ్లమని, నేడు జీతం వేస్తే ఆనందపడాల్సిన స్థాయికి రావడం బాధాకరమన్నారు. 11వ పీఆర్సీ ప్రతిపాదించిన పే స్కేల్‌ను బయటపెట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏల ఎరియర్స్ చెల్లించాలన్నారు. ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతోపాటు, పొరుగు సేవల సిబ్బందికి వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే 10న నల్ల మాస్కులు ధరించి 'స్పందన' విధుల్లో పాల్గొంటామన్నారు. నిరసనలో ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు త్రినాథరావు, ప్రధాన కార్యదర్శి కేఎస్ రావు, కో-ఆపరేటివ్ ఉద్యోగుల సంఘం నాయకులు శారదారావు, నమ్మి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ నాయకులు దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.



నల్ల కండువాలు ధరించి ఉద్యోగుల నిరసన

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

# E-monitoring roads: unpaid fines driving govt. rethink

Krishnadas Rajagopal
NEW DELHI

Four years after the introduction of a law enabling the electronic monitoring of roads and highways to prevent fatalities and accidents, the government in the Supreme Court is accepting that its implementation has potholes which require mending.

One of the blind spots in the implementation of Section 136A (electronic monitoring and enforcement of road safety) of the Motor Vehicles Act, 1988 is integral to its success and survival – to make sure that errant vehicle owners pay the traffic fines issued through e-challans.

Statistics presented before a Bench led by Chief Justice of India D.Y. Chandrachud on Thursday showed that only a miniscule 7.61% of drivers who were issued challans electronically have bothered to pay the fine in the past four years till March 10, 2023. A total 3.98 crore e-challans were issued in this period in smart cities across the country. These challans were worth a total of ₹3,877.36 crore in fines for various traffic offences.



**Whopping number:** The 'unrealised' amount of traffic fines issued through e-challans is ₹3,582.1 crore. FILE PHOTO

However, the authorities have only been able to collect ₹295.26 crore.

The "unrealised" amount of traffic fines issued through e-challans remains a whopping ₹3,582.1 crore.

"The impact of the entire exercise of electronic monitoring and e-challans stands substantially reduced by considerably less recovery of e-challan amounts, which was in fact intended to deter vehicle owners from committing traffic rule violations," petitioner Kishan Chand Jain has submitted.

The government seems to have geared towards action now, as per a report filed by the Supreme Court Committee on Road Safety through amicus curiae Gaurav Agrawal.

**Detailed guidelines**

The report said the Road Ministry has, in several meetings held with the apex court committee, indicated that it would take up the "exercise of standardisation and bring out detailed guidelines to integrate software and hardware with e-vahan/e-challan".

The case before the apex court had also proposed evolving a 'one nation-one challan system' with a view to integrate the inter-State systems to effectively e-challan inter-State motor vehicles.

ఈనాడు
epaper.eenadu.net

## వాకపల్లి ఘటనపై ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించాలి

### మావోయిస్టు నేత గణేష్

**పాడేరు, న్యూస్‌టుడే:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం వాకపల్లిలో మహిళలపై జరిగిన అత్యాచార కేసులో పోలీసులు నిర్దోషులుగా బయటకు రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సీపీఐ (మావోయిస్టు) ఆంధ్ర-ఒడిశా స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక లేఖ విడుదల చేశారు. గిరిజన మహిళలకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగాన్ని నిల దీస్తూ ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల వ్యక్తులు, విద్యార్థి మేధావులు, మహిళలు, హక్కుల సంఘాలు, ఆదివాసీలు సంఘటితమై బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. తమపై అత్యాచారం జరిగిందని బాధిత మహిళలు ప్రభుత్వాన్ని విన్నవించుకున్నా పోలీసులను రక్షించేం దుకే ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. నిరుపేదలకు సరైన న్యాయం జర గదని మరోసారి రుజువైందని, పోలీసులు ఏనాడూ కోర్టుకు హాజరు కాలే దని లేఖలో ఆరోపించారు. బాధిత మహిళలు 16 సంవత్సరాలుగా అలు పెరగని పోరాటం చేశారన్నారు. ప్రస్తుత తీర్పు తమను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని తెలిపారు.

Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

సాక్షి

# పోలీస్ స్టేషన్ నుంచి గంజాయి నిందితుడి పరారీ

**సీతమ్మధార (విశాఖ):** గంజాయి తరలింపు కేసులో పట్టుబడిన ఇద్దరు నిందితుల్లో ఓ వ్యక్తి స్టేషన్ నుంచి బేడీలతో పరారయ్యాడు. ఫోర్త్‌టౌన్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన పోలీసులను ఉలిక్కిపడేలా చేసింది. సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు బృందాలుగా ఏర్పడి.. నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. లిక్విడ్ గంజాయి తరలిస్తున్నట్లు సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం రైల్వేస్టేషన్ దరిలో తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చిన్నపాచిల గ్రామానికి చెందిన పప్పు నూకరాజు, చోడవరం మండలం లక్ష్మీపురానికి చెందిన సియాదుల సత్తిబాబును పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 2 లీటర్ల లిక్విడ్ గంజాయి ప్యాకెట్లతో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. శుక్రవారం రాత్రి వారు పోలీస్ కస్టడీలో ఉండగా.. ఏఎస్ఐతో పాటు మరో ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు వారికి కాపలాగా ఉన్నారు. ఉదయం మరుగుదొడ్డికి వారిని తీసుకెళ్లే క్రమంలో తప్పించుకునేందుకు ప్రయత్నించారు. సత్తిబాబు బేడీలతోనే మహిళా కానిస్టేబుల్ జయలక్ష్మిని తోసేసి పరారయ్యాడు. నూకరాజు పరుగెత్తలేక పోలీసులకు దొరికిపోయాడు. కైలాసపురం డీఎల్‌బీ గ్రౌండ్ సమీపంలో బేడీలతో సత్తిబాబు స్థానికులకు కనిపించడంతో పట్టుకోవడానికి ప్రయత్నించగా.. అక్కడ నుంచి పరుగులు తీశాడు. ఈస్ట్ ఇన్‌చార్జి ఏసీపీ వివేకానంద ఘటనపై విచారణ చేపట్టారు.



పరారైన సత్తిబాబు

Date: 09/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# సాయం చేస్తే.. ఫోన్లు కొట్టేశాడు



పోలీసులు స్వాధీనం చేస్తున్న ఫోన్లు



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ(క్రైం) నాగన్న

- బైక్ దొంగ కోసం గాలిస్తే సెల్‌ఫోన్ల దొంగ దొరికాడు
- రూ.5.50 లక్షలు విలువ చేసే 42 మొబైల్స్, బైక్ స్వాధీనం
- కొత్తవలసకు చెందిన గంటా ఎలియా అరెస్ట్
- మరో ఇద్దరి కోసం గాలింపు

దొండపర్తి(విశాఖ దక్షిణ): బైక్ దొంగ కోసం దర్యాప్తు చేస్తే మొబైల్స్ చోరీ వ్యవహారం వెలుగుచూసింది. జల్సాల కోసం బైక్‌లు చోరీ చేస్తూ.. బైక్‌పై వెళుతూ పడిపోతున్నట్లు నటిస్తూ.. సాయం చేయడానికి వచ్చిన వారి నుంచి మొబైల్స్‌ను దొంగలించే ఘరానా దొంగను హార్బర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి బైక్‌తో పాటు 42 స్మార్ట్ ఫోన్లు, ఒక ఆపిల్ ఐపాడ్, 5 కీపాడ్ మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతడితో పాటు చోరీలకు పాల్పడిన మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు డీసీపీ(క్రైం) జి.నాగన్న తెలిపారు. శనివారం పోలీస్ సమావేశ మందిరంలో కేసు వివరాలను విలేకరులకు వెల్లడించారు. పెందుర్తి మండలానికి చెందిన అంగటి భాను ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన ఉదయం 10 గంటలకు కాన్వెంట్ జంక్షన్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కింద తన పల్సర్ బైక్ పార్క్ చేసి కూరగాయల మార్కెట్‌కు వెళ్లాడు. తిరిగి 11 గంటలకు వచ్చి చూసేసరికి బైక్ కనిపించలేదు. దీంతో అతడు కొద్ది రోజులు బైక్ కోసం వెతికి దొరకకపోవడంతో అదే నెల 26వ తేదీన హార్బర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా కొత్తవలసలో 202 కాలనీకి చెందిన గంటా ఎలియా ఈ బైక్ చోరీ చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో ఎలియాను కాన్వెంట్ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా బైక్ దొంగతనంతో పాటు మొబైల్స్ చోరీ చేసినట్లు కూడా అంగీకరించాడు.

అతడు మొబైల్స్ చోరీ చేసే విధానాన్ని చెప్పడంతో పోలీసులు సైతం విస్మయానికి గురయ్యారు. బైక్‌పై వెళుతూ పడిపోతున్నట్లు నటించిన సమయంలో సాయం చేయడానికి వచ్చే వారి పాకెట్ నుంచి మొబైల్స్‌ను చాకచక్యంగా కొట్టేసినట్లు అంగీకరించారు. ఇలా అతడు చోరీ చేసిన రూ.5.5 లక్షలు విలువ చేసే 42 స్మార్ట్‌ఫోన్లు, ఒక ఆపిల్ ఐపాడ్, 5 కీపాడ్ మొబైల్స్‌ను, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎలియాను అరెస్ట్ చేశారు. ఈ చోరీల్లో మరో ఇద్దరి పాత్ర కూడా ఉన్నట్లు తెలుసుకొని వారి కోసం గాలిస్తున్నారు. ఈ కేసును ఛేధించిన హార్బర్ డివిజన్ క్రైం ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం, సీఐ కె.దుర్గాప్రసాద్, ఎస్‌ఐ డి.సూరిబాబు, ఏఎస్‌ఐ ఆయూబ్‌ఖాన్, మల్కాపురం క్రైం హెచ్‌సీ ఎస్.మురళి, కానిస్టేబుల్ సి.హెచ్.శ్రీను, హార్బర్ క్రైం కానిస్టేబుల్ ఎం.కె.వేణుగోపాల్‌లను డీసీపీ(క్రైం) జి.నాగన్న అభినందించారు.

## చైన్ స్నాచర్ల కోసం మూడు బృందాలు

మూడు రోజుల క్రితం నగరంలో మూడు ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన వారిని పోలీసులు గుర్తించారు. వారు మహారాష్ట్రలో థానే దగ్గర కల్యాణ్ అనే గ్రామానికి చెందిన వారుగా నిర్ధారణకు వచ్చారు. వారిని పట్టుకొనేందుకు పోలీసులు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరు థానేకు వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో స్నాచింగ్‌కు పాల్పడిన వారి కోసం గాలిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి ఆ ముగ్గురు వ్యక్తులు ఐదు రోజుల క్రితమే ఒకే రైలులో వేరువేరుగా విశాఖకు వచ్చి ఒక లాడ్జిలో దిగినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వారు ఇక్కడ బైక్‌ను చోరీ చేసి దాని మీదే ఈ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. పోలీసులు ముందు బైక్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేయగా చోరీ చేసిన బైక్‌పై వచ్చి ఈ స్నాచింగ్‌లు చేసినట్లు గుర్తించారు. అలాగే వారు నేరుగా ఇక్కడి నుంచి రైలులో వెళ్లిపోయినట్లు తెలుసుకొని వెంటనే విశాఖ పోలీసులు మహారాష్ట్రకు పయనమయ్యారు. స్నాచింగ్‌కు పాల్పడిన వారిని గుర్తించామని, త్వరలోనే వారిని పట్టుకుంటామని డీసీపీ(క్రైం) జి.నాగన్న తెలిపారు.

Date: 09/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam District), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

సాక్షి

● తెలంగాణ

## కలెక్టర్‌ను తనిఖీ చేసిన కానిస్టేబుల్!



కలెక్టర్ గౌతమ్‌ను తనిఖీ చేస్తున్న కానిస్టేబుల్

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా ఖమ్మం జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. అధికారులు, ఇన్విజిలేటర్లతో సహా ఎవరినీ సెల్‌ఫోన్లతో పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించడం లేదు. శనివారం ఖమ్మంలోని నారాయణ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసేందుకు కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను సైతం ఓ కానిస్టేబుల్ క్షుణ్ణంగా పరిశీలించాకే లోపలికి అనుమతించారు.

Date: 09/
(Vis
Sour

## పోలీస్ కమిషనర్‌గా త్రివిక్రమ్ వర్మ



దొండపర్తి (విశాఖ దక్షిణ): విశాఖ నూతన పోలీస్ కమిషనర్‌గా సి.ఎం. త్రివిక్రమ్ వర్మ నియమితులయ్యారు. ఇప్పటివరకు సీపీగా విధులు నిర్వర్తించిన సిహెచ్. శ్రీకాంత్ సీఐడీ ఐజీగా బదిలీ అయ్యారు. అలాగే డీసీపీ (లా అండ్ ఆర్డర్)గా ఉన్న సుమిత్ సునీల్ గరుడ్‌ను ఎస్‌ఐబీ ఎస్పీగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో 2016 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఉన్న వాసన్ విద్యా సాగర్‌నాయుడును నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 2005 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సి.ఎం.త్రివిక్రమ్ వర్మ సమర్థవంతమైన అధికారిగా పేరు సంపాదించారు. వైద్య విద్యను అభ్యసించినప్పటికీ సివిల్స్‌పై మక్కువతో ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా ఐజీగా విధులు నిర్వర్తిస్తున్న ఈయనకు విశాఖతో కూడా అనుబంధం ఉంది. 2015లో విశాఖ డీసీపీగా విధులు నిర్వర్తించారు. సీఐడీ డీఐజీగా, ప్రకాశం జిల్లా ఎస్పీ, విశాఖ డీసీపీ, ఏపీఎస్పీ 8వ బెటాలియన్ కమాండెంట్, తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ, రంపచోడవరం ఏఎస్పీ, నర్సీపట్నం ఓఎస్‌డీగా విధులు నిర్వర్తించారు.

సాక్షి

# 39 మంది ఐపీఎస్‌ల బదిలీ

- విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీజీగా రవిశంకర్ అయ్యనార్
- శాంతిభద్రతల ఏడీజీగా శంకబ్రత బాగ్చి
- విశాఖ సీపీగా త్రివిక్రమ్ వర్మ
- గుంటూరు రేంజ్‌కి పాలరాజు, ఏలూరు రేంజ్‌కి అశోక్ కుమార్, అనంతపురం రేంజ్‌కి అమ్మిరెడ్డి బదిలీ
- పలు జిల్లాల ఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



- వివరాలు 2లో

Date: 09/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 3
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

న్యూస్‌టుడే, ఎం.వి.పి.కాలనీ



# నగర పోలీసు కమిషనర్‌గా..
# డాక్టర్ త్రివిక్రమ వర్మ





## డీసీపీ-1గా వాసన్ విద్యాసాగర్‌నాయుడు

నగర పోలీసు కమిషనర్‌గా డాక్టర్ త్రివిక్రమ వర్మ నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా నగర పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సి. హెచ్. శ్రీకాంత్‌ను సి.ఐ.డి. ఐజీగా, శాంతిభద్రతల డీసీపీ-1 సుమిత్ సునీల్ గరుడను ఎస్ఐబీ ఎస్పీగా బదిలీ చేశారు. శ్రీకాంత్ స్థానంలో 2005 బ్యాచ్‌కు చెందిన త్రివిక్రమ వర్మను నియమించారు. ఈయన ప్రస్తుతం గుంటూరు రేంజ్ ఐజీగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఆయన విధుల్లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

● నగరంలో కీలకమైన శాంతిభద్రతల విభాగం డీసీపీ-1 సుమిత్ సునీల్ గరుడ స్థానంలో 2016 బ్యాచ్‌కు చెందిన వాసన్ విద్యాసాగర్‌నాయుడు నియమితులయ్యారు. విద్యాసాగర్ నాయుడు ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు.

● డాక్టర్ త్రివిక్రమ వర్మ గతంలో విశాఖలో డీసీపీగా విధులు నిర్వహించారు. పలు జిల్లాల్లో ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. గత ఏడాది ప్రధాని పర్యటనలో భాగంగా ఏయూ మైదాన ప్రాంతంలోని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాసన్ విద్యాసాగర్‌నాయుడు కూడా ప్రధాని పర్యటనలో భాగస్వాములయ్యారు.



## సీఐడీకి బదిలీ అయిన సీపీ సి.హెచ్.శ్రీకాంత్

● జిల్లాల పునర్విభజన తర్వాత గత ఏడాది ఏప్రిల్‌లో విశాఖ సీపీగా శ్రీకాంత్, డీసీపీ-1 సుమిత్ సునీల్ గరుడ బాధ్యతలు స్వీకరించారు. సీపీ బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీకాంత్ ప్రధానంగా నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి దాదాపుగా కట్టడి చేశారు. ప్రధాని పర్యటన, జి.ఐ.ఎస్., జి-20 సదస్సులను విజయవంతం చేయటంలో కీలకపాత్ర పోషించారు. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రించేందుకు శ్రమించారు. ఆయన హయాంలో కొంతమంది సి.ఐ.లకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు విమర్శలు ఎదుర్కొన్నారు. డీసీపీ-1గా సుమిత్ సునీల్ గరుడ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దిగువ సిబ్బందికి అత్యధిక సంఖ్యలో మెమోలు జారీ చేసినట్లుగా విమర్శలున్నాయి.

**టాస్క్‌ఫోర్స్ బాధ్యతల్లోకి త్రినాథరావు:** నగర టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా త్రినాథరావు తిరిగి నియమితులయ్యారు. ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు, జి-20 సన్నాహక సదస్సుల నేపథ్యంలో దేశ, విదేశీయుల రాకపోకలు ఉండటంతో పర్యవేక్షణ నిమిత్తం ఆయనను విమానాశ్రయానికి తాత్కాలికంగా నియమించారు. సదస్సులు ముగియటంతో ఆయనకు తిరిగి టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన తన బాధ్యతలు చేపట్టారు.

## ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ కమాండెంట్‌గా గౌతమి సాలి..

నగర పరిధిలో ఉన్న ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ కమాండెంట్‌గా 2015 బ్యాచ్‌కు చెందిన గౌతమి సాలి నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన కోయ ప్రవీణ్‌ను గ్రేహౌండ్స్ డి.ఐ.జి.గా నియమించారు. గౌతమి సాలి గతంలో విశాఖ డీసీపీ-1గా విధులు నిర్వహించారు. జిల్లాల విభజన తర్వాత ఆమెను అనకాపల్లి ఎస్పీగా నియమించారు. అనకాపల్లి నుంచి ఆమెను ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేశారు.



Date : 09/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :



శుభోదయం